




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్క్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 170 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
శనివారం 26 జనవరి 2025

RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


## ఓటర్ల దినోత్సవం.. ఈసీ పనితీరుపై
# భాజపా, కాంగ్రెస్‌ల మధ్య వార్

**నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈనేపథ్యంలో ఎన్నికల సంఘం పనితీరుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు.**

దిల్లీ, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈసందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్ల మధ్య పోస్ట వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. 'జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది.



ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును అభినందిస్తున్నా' అని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఈ పోస్టుకు ఇటీవల మన్ కీ బాత్లో చేసిన ప్రసంగాన్ని జోడించారు. అందులో పోలింగ్ ప్రక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజల శక్తిని బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేస్తుందని ప్రశంసలు కురిపించారు. ఇదిలాఉండగా.. ఈసీ పనితీరు పై కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అయినప్పటికీ.. మన ఎన్నికల ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించిందని కొనియాడారు. అయితే, మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యమని హెచ్చరించారు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సైతం ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తూ పోస్టు చేశారు.

# మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలి: సీఎం చంద్రబాబు

**ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడితే.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు.**

అమరావతి, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడితే.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఏఐ ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. దేశంలో మొదటిసారి దావోస్ వెళ్లాలని నిర్ణయించింది తానేనని చంద్రబాబు తెలిపారు. 1997 నుంచి అక్కడికి వెళ్తున్నట్లు చెప్పారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నానని.. రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో పెట్టడమే లక్ష్యమన్నారు. "మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలి. ఇప్పుడు ఐటీ అంటే హైటెక్ సిటీ అంటున్నారు. ఉమ్మడి ఏపీలో సీఎంగా ఉన్నప్పుడు ప్రపంచమంతా తిరిగి కంపెనీలు తెప్పించాను. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాళ్లు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. మనం ఎక్కడున్నా జన్మభూమి, కర్మభూమికి సేవ చేయాలి. తయారు చేసిన వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఎంఎస్ఎంఈలు సృష్టిస్తే ఎంతోమందికి ఉద్యోగాలు వస్తాయి.



### జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం

ప్రపంచంలో భారత్కు బంగారు భవిష్యత్తు ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతోంది. 2028 నుంచి జీడీపీ వృద్ధి రేటులో చైనాను అధిగమిస్తాం. యువ భారత్ మనకున్న అద్భుత అవకాశం. జీడీపీ వృద్ధి రేటులో మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో ఉండబోతోంది. రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. ఆ సంస్థ రూ.95వేలకోట్ల పెట్టుబడులు పెడుతోంది. అనకాపల్లి వద్ద 1.35 లక్షల కోట్లతో స్టీల్ప్లాంట్ రాబోతోంది. రూ.1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. గ్రీన్ అమ్మోనియా కూడా కాకినాడ నుంచి ఎగుమతి చేయనున్నాం.

### విశాఖలో గూగుల్ ఏర్పాటు.. గేమ్ ఛేంజర్

రాష్ట్రంలో 10 పోర్టులు ఉన్నాయి. వాటిని సమగ్రంగా వినియోగించుకోలేకపోతున్నాం. మన వనరులు, ఉత్పత్తి ఇతర ప్రాంతాలకు సరిగా ఎగుమతి చేయలేకపోతున్నాం. కొన్ని చిన్నచిన్న దేశాలు కూడా పోర్టుల ద్వారా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక ఫోరం గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేస్తోంది. అమరావతితో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను దావోస్లో వివరించాం. సమీప కాలంలోనే భారత్కు ప్రపంచవ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. విశాఖలో గూగుల్ ఏర్పాటు గేమ్ఛేంజర్గా మారబోతోంది. టీసీఎస్ కూడా యూనిట్ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో భవిష్యత్ అంతా పర్యాటకానిదే.

### బిలేట్స్ సహకారం కోరాం..

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిలేట్ను కోరాం. మిలిందా గేట్స్ ఫౌండేషన్ సహకారానికి విజ్ఞప్తి చేశాం. పెట్టుబడుల కోసం రాష్ట్రంలో ఎకో సిస్టమ్ రూపకల్పన చేస్తున్నాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నా. రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచపటంలో పెట్టడమే మా లక్ష్యం. మనవాళ్లు ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నాం. 2047 నాటికి అత్యంత ప్రభావిత వ్యక్తులుగా తెలుగువాళ్లు ఉంటారు. ప్రపంచానికి అన్ని సేవలూ ఇవ్వగలిగే స్థాయికి ఏపీ రాబోతోంది.

### విధ్వంసం చేసి గొంతు చించుకుంటున్నారు

గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. రాజధాని అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయి. పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయి. 2027 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి నీళ్లిస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ.11,457 కోట్లతో రివైవ్ ప్యాకేజ్ ఇచ్చింది. విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుంటున్నారు. అమరరాజా లాంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేశారు. సాధారణ పౌరుడికి మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం, తలసరి ఆదాయం పెంచడమే మా లక్ష్యం.

### దావోస్ ఒప్పందాలపై దుష్ప్రచారం..

దావోస్లో జరిగిన ఒప్పందాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలు, వివిధ దేశాల ప్రతినిధుల సమావేశానికి దావోస్ వేదిక. మూడు రోజుల్లో అందరినీ ఒకే చోట కలిసే అవకాశముంటుంది. ప్రపంచంలో వచ్చే ఆధునిక ఆలోచనలు, ట్రెండ్స్ తెలుసుకునే అవకాశం కలుగుతుంది. మొత్తంగా నెట్ వర్కింగ్ చేసుకోవచ్చు. దావోస్ సదస్సుల్లో ఈసారి గ్రీన్ ఎనర్జీ- గ్రీన్ హైడ్రోజన్, ఏఐ కీలక అంశాలుగా మారాయి" అని చంద్రబాబు అన్నారు.

# చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దు : హోంమంత్రి అనిత

**చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దని హోంమంత్రి అనిత అన్నారు.**

**విశాఖ, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దని హోం మంత్రి అనిత అన్నారు. ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నాయని విమర్శించారు. విశాఖ జువైనల్ హోము ఆమె పరిశీలించారు. రెండు రోజుల క్రితం సిబ్బంది తమను వేధిస్తున్నారని బాలికలు చేసిన ఆరోపణలపై ఇప్పటికే ఆమె నివేదిక కోరారు. వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.**



విశాఖ బాలికల సదన్ మొత్తం 56 మంది బాలికలు ఉన్నారని మంత్రి చెప్పారు. వాళ్లు చదువుతో పాటు వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కొంతమంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని.. వారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిది. దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదు. మా బాధ్యత మాకు తెలుసు. సమస్య పరిష్కారం అయినా.. భవిష్యత్తులో ఎలాంటి సమస్య తిరిగి రాకూడదని ఈరోజు బాలికల సదన్ను సందర్శించాను. వైకాపా 'ఎక్స్' ఖాతాలో 80 శాతం అవాస్తవాలే. గత ఐదు సంవత్సరాలు అబద్ధాలతో గడిపేశారు. ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. తప్పు చేసిన వాళ్లకు కచ్చితంగా శిక్ష పడుతుంది. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచేశారు." అని అనిత విమర్శించారు.

# నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు: సీఎం రేవంత్ రెడ్డి

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ఆదివారం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.**



హైదరాబాద్, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ఆదివారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో లోపాలుంటే బాధ్యులపై చర్యలు : ఎంపీ పురందేశ్వరి

**మధురపూడి (రాజమహేంద్రవరం) విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ భవన నిర్మాణ పనుల్లో ఇనుప కడ్డీలు ఊడిపడిన నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి ఘటనా స్థలిని పరిశీలించారు.**




రాజమహేంద్రవరం, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): మధురపూడి (రాజమహేంద్రవరం) విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ భవన నిర్మాణ పనుల్లో ఇనుప కడ్డీలు ఊడిపడిన నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి ఘటనా స్థలిని పరిశీలించారు. ఘటనపై అధికారులతో సమీక్షించారు. కూలిన సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. నిర్మాణ పనులు చేసేస్తున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్ ఎండీ మనోపూసప్పన్, వైఎస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్టు డీజీఎం శరవణన్లను.. ఘటనపై ఎంపీ నిలదీశారు. ఈ విషయంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడుతో మాట్లాడినట్టు చెప్పారు. ఇప్పటికే విమానయాన శాఖ అధికారులు, ఐఐటీ నిపుణుల బృందం విచారణ చేస్తోందని తెలిపారు. నివేదిక అందిన తర్వాత నిర్మాణంలో లోపాలు ఉన్నట్టు తేలితే బాధ్యులపై చర్యలు ఉంటాయని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## మూడేళ్లలో యుమునా నది శుభ్రం..
# దిల్లీ ఎన్నికల్లో భాజపా హామీలు

**దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి.. 'సంకల్ప పత్ర' పార్ట్-3 పేరుతో కేంద్రమంత్రి అమిత్ షా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు.**

దిల్లీ, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్): దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సంకల్ప పత్ర' పార్ట్-3 పేరుతో మేనిఫెస్టోను భాజపా ప్రకటించింది. కేంద్రమంత్రి అమిత్ షా దీన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ.. తమ మేనిఫెస్టోలో బూటకపు వాగ్దానాలు ఉండవన్నారు. "భాజపా 'సంకల్ప పత్రం'లో బూటకపు వాగ్దానాలు లేవు. ఢిల్లీలో చేపట్టాల్సిన పనుల జాబితా మాత్రమే ఉంది. దిల్లీకి చేసిన హామీలను నెరవేర్చడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైంది. కలుషితమైన యుమునా నదిని శుభ్రం చేయించలేదు. ప్రజలకు సరైన తాగునీటి సౌకర్యం అందించలేదు. దేశ రాజధానిని కాలుష్య రహితంగా మార్చలేదు. ఎన్నడూ లేని విధంగా కేజీవాల్ నేతృత్వంలో అవినీతి మరింతగా పెరిగిపోయింది" అని అమిత్ షా విమర్శించారు.



"దిల్లీలో రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు, రైల్వే లైన్ల కోసం రూ.15 వేల కోట్లు, ఎయిర్పోర్టుకు రూ. 21 వేల కోట్లను కేంద్రం అందించింది. పేదల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలను నిలిపివేయం. చేసిన వాగ్దానాలను కచ్చితంగా మా పార్టీ అమలు చేస్తుంది. భాజపా అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో యుమునా నదిని పూర్తిగా శుభ్రం చేయిస్తాం. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తాం. 1,700 అనధికార కాలనీలలో కొనుగోలు, అమ్మకంతో పాటు నిర్మాణం ఇలా పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తాం. రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తాం" అని హామీ ఇచ్చారు. "50 వేల ప్రభుత్వ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తాం. 20 లక్షల స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తాం. భాజపా అధికారంలోకి రాగానే తొలి కేబినెట్ సమావేశంలో చర్చించి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తాం" అని మేనిఫెస్టోలోని కీలక అంశాలను ఆయన పేర్కొన్నారు. కాగా.. ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్, భాజపా, కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తున్నాయి.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


# సీజ్ ద లయన్..
# ఎస్ఎస్ఎంబి29 మొదలుపెట్టిన రాజమౌళి..!





తాజాగా రాజమౌళి పెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సింహాన్ని లాక్ చేస్తున్నట్లు అర్థం వచ్చేలా ఆయన ఓ వీడియో పంచుకున్నారు.

మహేశాబాబు కథానాయకుడిగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రబృందం దృష్టి అంతా ఎఎస్ఎస్ఎంబి29కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. ఈనేపథ్యంలో తాజాగా రాజమౌళి ఒక ఆసక్తికర వీడియో పంచుకున్నారు. సింహాన్ని లాక్ చేసినట్లు అర్థం వచ్చేలా వీడియో చేశారు. పాస్పోర్ట్ చూపిస్తూ ఫొటోకు పోజ్ ఇచ్చారు. దీంతో ఈ సినిమా షూటింగ్ నిమిత్తం ఆయన విదేశాలకు బయల్దేరినట్లు తెలుస్తోంది. ఈ ఆసక్తికర వీడియోకు రాజమౌళి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. దీనికి మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. "ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను" అంటూ పోకిరి డైలాగును కామెంట్ చేశారు మహేశ్ బాబు. మొత్తానికి షూటింగ్ ప్రారంభమైంది అని అర్థం వచ్చేలా ప్రియాంక చోప్రా స్పందించారు. ఫైనల్లీ అంటూ నవ్వుతున్న ఎమోజీని ఆమె పంచుకున్నారు.






## హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా ఫిక్స్!

ఈ సినిమాలో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ప్రియాంక లాస్ ఏంజెలెస్ నుంచి హైదరాబాద్కు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆమె ఈ ప్రాజెక్ట్ కోసమే వచ్చారని కామెంట్స్ వినిపించాయి. తాజాగా రాజమౌళి వీడియోకు ప్రియాంక కామెంట్ పెట్టడంతో ఇందులో మహేశ్ సరసన ప్రియాంక ఫిక్స్ అని అనుకుంటున్నారు. ఆమెకు లుక్ టెస్ట్ కూడా పూర్తయినట్లు టాక్. మహేశ్- రాజమౌళి కాంబోలో రానున్న ఈ మూవీ ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా? అని సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎఎస్ఎస్ఎంబి వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ సినిమా కోసం ఇప్పటికే మహేశ్ లుక్ మార్చిన సంగతి తెలిసిందే. వెండితెరపై సరికొత్త లుక్ లో మహేశ్ కనిపించనున్నారు. ఈ సూపర్ స్టార్కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్. ఈ చిత్రంలో 'ఆర్ఆర్ఆర్ఆ'లో ఉన్న జంతువుల కంటే ఎక్కువ జంతువులు ఉంటాయని రాజమౌళి ఓ ఈవెంట్ లో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉంది.

## జాన్వీకపూర్‌తో పోటీ ఖుషీకపూర్ ఏమన్నారంటే


ఖుషీ కపూర్, జునైద్ ఖాన్ జంటగా నటించిన చిత్రం సలవ్‌యాపా'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.




దివంగత నటి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్, ఆమిరాఖాన్ తనయుడు జునైద్ ఖాన్ జంటగా నటించిన చిత్రం 'లవ్యాపా'. యూత్ఫుల్ లవ్ ఎంటర్టైనర్గా ఈ సినిమా రూపుదిద్దుకుంది. త్వరలో ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఖుషి పాల్గొని సినిమా విశేషాలు పంచుకున్నారు. ఇందులో యాక్ట్ చేయడం తనకెంతో నచ్చిందన్నారు. ప్రేక్షకులకు తప్పకుండా ఈ ప్రేమ కథ నచ్చుతుందని చెప్పారు. "మీ జీవితానికి సంబంధించి ఎలాంటి రొమాంటిక్ మూమెంట్ను ఫొటో తీసుకోవాలనుకుంటున్నారు?" అని ప్రశ్నించగా.. "ప్రత్యేకంగా అలాంటిది ఏమీ లేదు. ప్రపోజల్కు సంబంధించిన మూమెంట్ను ఫొటో తీసుకోవాలని ఉంది. అది ఎంతో ప్రత్యేకం కాబట్టి" అని బదులిచ్చారు. "ఎవరికైనా ప్రపోజ్ చేశారా?" అని అడగ్గా.. "నేను ఇప్పటివరకూ ఎవరికీ ప్రపోజ్ చేయలేదు" అని తెలిపారు. 'ది ఆర్చీస్' కో స్టార్ వేదాంగ్ రైనాతో ఖుషి ప్రేమలో ఉందంటూ వార్తలు వస్తోన్న వేళ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనంతరం కెరీర్ పరంగా జాన్వీకపూర్ తో పోటీ గురించి ప్రశ్నించగా.. "ఆ ఆలోచన మా ఇద్దరికీ లేదు. మేము పోటీ పడుతున్నామని అనుకోవడం వింతగా ఉంది. ఒకవేళ మేమిద్దరం కలిసి ఒకే చిత్రంలో యాక్ట్ చేస్తే.. తను నాకంటే బాగా చేయొచ్చు. దానిని కూడా నేను నా విజయంగానే భావిస్తా. అక్క కూడా అంతే. నేను ఏదైనా చిత్రంలో బాగా నటించి ప్రశంసలు అందుకుంటే అది తన విజయంగా చూస్తుంది. అంతేకానీ మా మధ్య పోటీ ఉంటుందని మేము ఎప్పుడూ అనుకోం" అని తెలిపారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే'. నేటితరం యువతీ యువకుల ప్రేమ కథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్ గా 'లవ్ యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. 2023లో విడుదలైన 'ది ఆర్చీస్'తో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్. అది డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. ఇందులో ఆమె నటనతో ఆకట్టుకున్నారు. ఆమె నటించిన రెండో చిత్రమే 'లవ్యపా'. గతేడాది విడుదలైన 'మహారాజ్ జునైద్ ప్రేక్షకులను అలరించారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- అంతర్జాతీయ ఉత్పాదకత దినోత్సవం
- 2011: జాతీయ ఓటర్ల దినోత్సవం
- 1736: గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రజ్ఞుడు జోసెఫ్ లూయిస్ లెగ్రాంజ్ జననం (మ.1813). (చిత్రంలో)
- 1918: కవి, హేతువాది చలనచిత్ర సంభాషణ రచయిత కొండవీటి వెంకటకవి జననం (మ.1991).
- 1925: హేతువాది, సంఘ సంస్కర్త పి. అచ్యుతరాం జననం (మ.1998).
- 1954: హేతువాది, మానవవాది ఎం.ఎన్.రాయ్ మరణం (జ.1887).
- 1980: మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించిన మదర్ థెరీసా ను భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది.
- 2004: అమెరికా ప్రయోగించిన ఆపర్చ్యునిటీ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద క్షేమంగా దిగింది.



జాతీయ ఓటర్ల దినోత్సవం



జోసెఫ్ లూయిస్ లెగ్రాంజ్




కొండవీటి వెంకటకవి



ఎం.ఎన్.రాయ్



మదర్ థెరీసా



ఆపర్చ్యునిటీ



### ఔటైనట్లు భావించిన రహానె..

## ఐదు నిమిషాల తర్వాత మళ్లీ బ్యాటింగ్కు పిలుపు

జమ్మూకశ్మీర్‌లో జరిగిన మ్యాచ్లో ముంబయి కెప్టెన్ రహానె తనకొచ్చిన ఛాన్స్ను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాడు.



రంజీ ట్రోఫీలో ముంబయి – జమ్మూకశ్మీర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో అజింక్య రహానెకు వింతైన అనుభవం ఎదురైంది. ఔటైనట్లు భావించి.. డగౌట్కు వెళ్లిన రహానెను ఐదు నిమిషాల తర్వాత అంపైర్లు క్రీజ్లోకి పిలిపించారు. అప్పటికే మరొక బ్యాటర్ కూడా మైదానంలోకి వచ్చాడు. అతడిని వెనక్కి పంపించిన రహానె బ్యాటింగ్ను కొనసాగించాడు. కానీ, కాసేపటికే ఔటై పెవిలియన్కు చేరాడు. అసలేం జరిగిందంటే?

శుక్రవారం రెండో ఇన్నింగ్స్ నూ ఓపెనర్లు త్వరగా ఔట్ కావడంతో కెప్టెన్ అజింక్య రహానె (16) ఆచితూచి ఆడాడు. ముంబయి ఇన్నింగ్స్ లో 25వ ఓవర్ను జమ్మూకశ్మీర్ బౌలర్ ఉమర్ నజీర్ వేశాడు. షార్ట్ పిచ్ బంతిని ఆడే క్రమంలో బంతి బ్యాట్ను తాకుతూ వికెట్ కీపర్ చేతుల్లో పడింది. ఫీల్డర్లు అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ఇచ్చాడు. రహానె కూడా పెవిలియన్ బాట పట్టాడు. అయితే, బౌలర్ క్రీజ్ బయటకు వచ్చి బంతిని విసిరినట్లు థర్డ్ అంపైర్ చెప్పాడు. దీంతో రహానెను వెనక్కి పిలిపించారు. అప్పటికే శార్దూల్ ఠాకూర్ బ్యాటింగ్ కోసం మైదానంలోకి వచ్చాడు. అతడిని మళ్లీ డగౌట్కు పంపించి.. రహానెతో ఆడించారు. నో బాల్పై అనుమానం ఉండటంతో రహానెను తొలుత మైదానంలోనే ఉండమని అంపైర్ చెప్పాడట. కానీ, రహానెకు అది వినిపించకపోవడంతో క్రీజ్ను వీడాడు. చివరికి అది నోబాల్ గా తేలడంతో ఆడే అవకాశం దక్కింది. కానీ, అదే స్పెల్లో నజీర్ (26.1వ ఓవర్) వేసిన బౌలింగ్లోనే రహానె ఔట్ కావడం గమనార్హం. ఆఫ్సైడ్ షాట్ కొట్టేందుకు ప్రయత్నించిన రహానె.. మిడాఫ్లో పరాస్ డోగ్రా అద్భుతమైన డైవింగ్ క్యాచ్లో పెవిలియన్ బాట పట్టాడు.

### అలా పిలిపించొచ్చా?

ఔటైనట్లు భావించి.. మైదానాన్ని వీడిన క్రికెటర్ను మళ్లీ బ్యాటింగ్కు పిలిపించే అవకాశం ఉందా? అనేది ఇప్పుడు అభిమానుల్లో నెలకొన్న అనుమానం. అయితే, ఆ అధికారం అంపైర్లకు ఉందని నిబంధనలు చెబుతున్నాయి. ఔట్ ఇవ్వకుండానే సదరు బ్యాటర్ పొరపాటున మైదానం వదిలేశాడని అంపైర్ సంతృప్తి చెందితే జోక్యం చేసుకోవచ్చు. ఫీల్డింగ్ జట్టు తదుపరి చర్య తీసుకోకుండా నిరోధించి.. బ్యాటర్ను వెనక్కి పిలిపించే అవకాశం ఉంది. తదుపరి డెలివరీలోగా ఎప్పుడైనా బ్యాటర్ను వెనక్కి పిలవొచ్చు. ఒకవేళ అదే చివరి వికెట్ అయితే మాత్రం అంపైర్లు మైదానం నుంచి వెళ్లిపోయేలోగా జరగాల్సి ఉంది.

### హెూం డెకరేషన్

## వాషింగ్ మెషిన్‌లో బట్టలే కాదు, ఇలాంటివాటిని కూడా ఉతకొచ్చు, మీకు తెలుసా లేదా

వాషింగ్ మెషిన్.. బట్టలు వాష్ చేసే పనిని ఈజీగా చేసే ఈ మిషన్‌లో కేవలం బట్టలు మాత్రమే కాదు, మరికొన్నింటిని వాష్ చేయడానికి కూడా వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

బట్టల్ని నీట్‌గా వాష్ చేయడానికి వాషింగ్ మెషిన్‌ని ఎక్కువగా వాడతారు. వీటి వల్ల చాలా మంది పని ఈజీగా పూర్తవుతుంది. ఎన్ని బట్టలైనా సరే మెషిన్‌లో వేసి సెట్టింగ్ చేసి కూర్చుంటే మనం సెట్ చేసిన టైమ్‌కి బట్టలు చక్కగా క్లీన్ అయిపోతాయి. దీంతో ఆ టైమ్‌ని మరికొన్ని పనులు చేసేందుకు వాడొచ్చు.అయితే, ఇంత ముఖ్యమైన వాషింగ్‌మెషిన్‌ని కేవలం బట్టలు వాష్ చేయడానికే కాదు.. మరికొన్నింటిని కూడా క్లీన్ చేయడానికి వాడొచ్చు. సాధారణంగా వీటిని చేత్తో వాష్ చేస్తే చాలా టైమ్ పడుతుంది. కానీ, వీటిని మనం ఏంచక్కా మెషిన్‌లోనే సూపర్బ్‌గా వాష్ చేసుకోవచ్చు. మరి అవేంటో తెలుసుకోండి.




### క్యాప్స్



మనం చలికాలంలో వాడే గ్లోవ్స్, క్యాప్స్, నీ క్యాప్స్, ఎల్బో ప్యాడ్స్, వోవెన్ బెల్ట్స్ అన్నీ కూడా మెష్ బ్యాగ్‌లో పెట్టి ఓసారి వాష్ చేసి చూడండి. అయితే అన్ని కుక్కి పెట్టొద్దు. దూరం దూరం ఉండేలా చూసుకోండి. అప్పుడే చక్కగా మరకలు పోతాయి.

### పిల్లలకి సంబంధించినవి




పిల్లలకి సంబంధించిన వస్తువులన్నీ ఓ సారి ఉతకొచ్చు. వారు ఆడుకునే సాఫ్ట్ టాయ్స్ అన్నీ కలిపి ఓ సారి వేయండి. అయితే, వీటితో పిల్లల వస్తువుల్ని కలిపి వేయొద్దు. అంటే స్వెటర్స్ అలాంటి వాటిని ఉతకొద్దు.

### కిచెన్ టూల్స్



కిచెన్ టూల్స్ అయిన టేబుల్ మ్యాట్స్, గ్లౌజెస్, రబ్బర్ చాపింగ్ మ్యాట్స్, ఓవెన్ క్లాత్స్, మౌస్ ప్యాడ్స్, కిచెన్ స్పాంజెస్ వంటివి కూడా వాడొచ్చు. ఓ రకంగా చెప్పాలంటే కిచెన్‌కి సంబంధించిన క్లాత్స్, కిచెన్ నాప్‌కిన్స్ వంటివి కూడా వాషింగ్ మెషిన్‌లో ఉతకొచ్చు. రెగ్యులర్‌గా ఉతికితే ఇవి కొత్తవాటిలా ఉంటాయి.

### కర్టెన్స్



కర్టెన్స్ అన్నింటినీ కూడా కలిపి ఓ సారే ఉతక్కోవచ్చు. అయితే, వాటిని వేలాడదీసే రింగ్స్ అవి ఇతర వాటికి తగలకుండా చక్కగా కట్టి మెష్ బ్యాగ్‌లో పెట్టాలి. దీంతో మురికి చక్కగా పోతుంది. వీటిని నెలకి రెండుసార్లైనా చక్కగా వాష్ చేసుకోవచ్చు.

### దుప్పట్లు, బ్లాంకెట్స్



హెవీ దుప్పట్లు, బ్లాంకెట్స్ కూడా ఒక్కొక్కటిగా ఉతకొచ్చు. దీంతో అవి చక్కగా వాష్ అవుతాయి. పైగా త్వరగా కూడా ఆరతాయి. వీటిని ఉతికేటప్పుడు కాస్తా వేడినీటిలో సర్ఫ్ వేసి నానబెట్టి తర్వాత వాషింగ్ మెషిన్‌లో ఉతకొచ్చు.

### మ్యాట్స్



అదే విధంగా, చాలా మంది ఇంట్లో ఫ్యాబ్రిక్ రగ్స్, మ్యాట్స్, ఫ్లోర్ మ్యాట్స్ వంటివి వేస్తుంటారు. వీటిని కూడా ఏంచక్కా వాషింగ్‌మెషిన్‌లో వేయొచ్చు. అయితే, అన్నింటినీ సెపరేట్‌గా వేస్తే మంచిది. కారణం పెరగకుండా ఉంటాయి. దీంతో పాటు యోగా మ్యాట్ కూడా కూడా చక్కగా వాషింగ్ మెషిన్‌లో వేయొచ్చు. అయితే, అది కూడా ఫ్యాబ్రిక్‌వి అయి ఉండాలని గుర్తుపెట్టుకోండి. అదే విధంగా, చాలా మంది ఫాలో అవుతూనే ఉంటారు. అయినా ఓ సారి తెలుసుకోవడం మంచిది.

### బ్యాగ్స్



కొన్ని లంచ్ బ్యాగ్స్, రీయ-యూజెబుల్ బ్యాగ్స్ వాటిని కూడా సెపరేట్‌గా వాషింగ్‌మెషిన్‌లో వేసి ఉతకొచ్చు. దీంతో వాటికి ఉన్న మురికి చక్కగా పోతుంది. జిడ్డు కూడా దూరమవుతుంది. ముఖ్యంగా వెజిటేబుల్స్ తీసుకొచ్చి అయిన మరకలు కూడా చక్కగా పోతాయి. బ్యాక్ ప్యాక్స్, జిమ్ బ్యాగ్స్ కూడా వాష్ చేయొచ్చు.